# భద్రత మండలి సంస్కరణ పై UNGA నిర్ణయం

సెప్టెంబర్ 14, 2015

భద్రత మండలి సంస్కరణ విషయము పై జనరల్ అసెంబ్లి అధ్యక్షుడు ప్రవేశపెట్టిన టెక్స్ట్ ను ముందుకు తీసుకు వెళ్లాలన్న UN జనరల్ అసెంబ్లి నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతిస్తుంది. రెండు దశాబ్దాల చర్చల తరువాత, భాష-ఆధారిత చర్చలకు అవకాశమిస్తున్న ఈ పరిణామం ఓ ముఖ్యమైన పరిణామం. ఈ భాషను అన్నీ UN సభ్య దేశాలు ఏకాభిప్రాయంతో స్వీకరించటమనేది ఈ విషయములో ముందుకెళ్లటముపై అంతర్జాతీయ సమాజము యొక్క మద్దతుని ప్రతిబింబిస్తుంది.

IGN ను భాష-ఆధారిత చర్చ ప్రక్రియ వైపు తీసుకు వెళ్లడంలో 69 వ జనరల్ అసెంబ్లి సదస్సు అధ్యక్షుడు HE Mr. సం కూటేశ మరియు ఇంటర్-గోవెర్న్మెంటల్ నెగోషియషన్స్ (IGN) ప్రక్రియ అధ్యక్షుడు HE Mr. కౌర్తెనాయ్ రాష్త్రయ్ నేతృత్వాన్ని మేము గాఢంగా మెచ్చుకొంటున్నాము.

UNGA 70 వ సదస్సు లో గట్టి ఫలితాలు వచ్చే ఉద్దేశ్యంతో, ఈ భాష-ఆధారిత చర్చలు త్వరగా మొదలవ్వాలని మేము ఎదురు చూస్తున్నాము. ఎంతో కాలంగా మరుగునపడివున్న UN భద్రత మండలి సంస్కరణలను సాధించేందుకు తద్వారా ప్రపంచ సవాళ్లను సమర్ధవంతముగా ఎదుర్కొనే భద్రత మండలిని సమాయత్తం చేసేందుకు గాను, ఈ ప్రక్రియ లో నిర్మాణాత్మకం గా పాల్గొనాలని అన్నీ సభ్య దేశాలని మేము అభ్యర్దిస్తున్నాము

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 14, 2015